క్లుప్తంగా

బ్రాహ్మణ సంక్షేమానికి కృషి

రూ.50కోట్లు కేటాయించడంపై హర్షం

హుడాకాంప్లెక్స్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024–25 బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్లు ప్రకటించిందని, వారి సంక్షేమానికి కృషి చేయాలని బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం వంద కోట్లు కేటాయించిందని, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని రూ.150 కోట్లకు పెంచితే బాగుండేదని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పునరుద్ధరణకు కృషి చేయాలని పేర్కొన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన శ్రీధర్‌బాబు తక్షణమే బ్రాహ్మణ జాతికి ఒక భరోసా కల్పిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కార్పొరేటర్ భిక్షపతిచారి తదితరులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ సిర్లాహిల్స్ ప్రభుత్వ పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను శనివారం పాఠశాల ఆవరణలో స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి, తిరుమలహిల్స్ కాలనీవాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన గంగాధర్, ఉపాధ్యాయులు సుజాత, ఆంజనేయులు, స్వరాజ్యలక్ష్మీ, రమాదేవిలను ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అక్కి మాధవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సైదులు, కాలనీ అధ్యక్షుడు రఘుశ్రీ, ప్రధాన కార్యదర్శి పాలెం నరేందర్‌గౌడ్, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, భరత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



పాటలు పాడుతూ అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కందుకూరు: మండల పరిధిలోని దెబ్బడగూడలో తెలంగాణ సాంస్కృతిక సారథి రంగారెడ్డి జిల్లా కళాకారుల బృందం శనివారం పర్యటించింది. వర్షం నీటి సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలను గురించి కళాప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కార్యక్రమంలో కళాకారులు అనిల్, శ్రీనివాస్, ఎల్.నిఖిలేశ్వర్, ఎం.రాజేశ్వరి, వసంతలక్ష్మి, సునీత, జోత్స్న, సత్యవాణి, కరుణ, దీక్షిత, అపూర్వ, అమూల్య, సంధ్య పాల్గొన్నారు.

మహిళామోర్చా ఉపాధ్యక్షురాలిగా నివేదిత



బడంగ్‌పేట్: బడంగ్‌పేటకు చెందిన నివేదితను జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బొక్క జంగారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నివేదిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా ప్రజల తరుపున ఉండి న్యాయం కోసం పోరాటం చేస్తానన్నారు. ఈ నియామకానికి సహకారం అందించిన జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డికి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, మహిళామోర్చ అధ్యక్షురాలు రమాదేవి, పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్‌పేట కార్పొరేషన్ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

హుడాకాంప్లెక్స్: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా శిక్షణ అవసరమని విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. శనివారం యోగా శిక్షణ సాధన బ్రోచర్‌ను చంద్రకుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా యోగా గురువు ఇస్మాయిల్ మాట్లాడుతూ.. హుడాకాంప్లెక్స్ లోటస్‌ల్యాప్ స్కూల్‌లో ప్రతిరోజు ఉదయం 5 నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులు ఉంటాయని, వ్యాయామాలు, ప్రాణాయామాలు, ఆసనాలు, ధ్యానం, సూర్య నమస్కారాలు నేర్పించి సాధన చేయిస్తామని తెలిపారు. 14 నుంచి 70 సంవత్సరాలలోపు వారు పాల్గొనవచ్చని తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్‌ఆర్ తదితరులు

- మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్
- కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

కందుకూరు: కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా అందరూ పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఎవర్ని పార్టీలో కొత్తగా చేర్చుకోవాలన్నా తప్పనిసరిగా పార్టీ గ్రామశాఖ, మండల శాఖల నుంచి అనుమతి తీసుకుంటామన్నారు. ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలన్నారు.

మండల పార్టీ అధ్యక్ష ఎన్నికకు పోటీ

మండల పార్టీ అధ్యక్షుడిగా ఆసక్తి కలిగి వారు ముందుకు రావాలని ఈ సందర్భంగా కేఎల్‌ఆర్ కోరారు. దీంతో అధ్యక్ష ఎన్నికకు పోటీలో ఉంటున్నట్లుగా ఆ పార్టీ నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, కె.రాజాప్రతాప్ రెడ్డి, ఎ.సత్యనారాయణ, ఎస్.మల్లేష్, డి.నర్సింహచారి, ఐ.రాకేష్‌గౌడ్, ఎస్.వెంకట్‌రాంరెడ్డి, ఎస్.వీరారెడ్డి, కె.మదన్‌పాల్‌రెడ్డి, సయ్యద్ అజీజ్, ఎస్.జగన్ ముందుకొచ్చారు. దీంతో ఆగస్టు 1వ తేదీన సీఎం కార్యక్రమం ఉందని, ఆ కార్యక్రమం పూర్తయిన రెండు, మూడు రోజుల్లో అందరి అభిప్రాయాన్ని సేకరించి అధ్యక్ష పదవికి సరైన వ్యక్తిని నిర్ణయిద్దామని చెప్పి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, సీనియర్ నాయకులు కప్పాటి పాండురంగారెడ్డి, ఈశ్వర్‌గౌడ్, ఎండీ అఫ్జల్‌బేగ్, బి.భూపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, చిర్ర సాయిలు, కొండారెడ్డి, సులేమాన్, హన్మంత్‌రెడ్డి, వీరేష్, లచ్చానాయక్, జి.యాదయ్య, మల్లేష్‌యాదవ్, శేఖర్‌రెడ్డి, ఇబ్రాయేల్, ఈ.శ్రీకాంత్‌రెడ్డి, ఎస్.రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

పహాడీషరీఫ్: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం శనివారం కనుల పండువగా కొనసాగింది. చండీ ఉపాసకుడు బ్రహ్మశ్రీ రేవల్లి రాజుశర్మ నేతృత్వంలో పురోహితులు మాడుగుల శ్రీనివాసశర్మ, రామ చైతన్యశర్మ, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఉదయం 10.27 గంటలకు బొడ్రాయి ప్రాణప్రతిష్ఠ, అష్టబలి, మహాబలి మహాపూర్ణాహుతి నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే క్యూలైన్ పాటించి బొడ్రాయిని దర్శించుకున్నారు. బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, మీర్‌పేట్ కార్పొరేటర్ మద్ది సబితారాజశేఖర్‌రెడ్డిలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్‌కుమార్‌యాదవ్‌ల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు ఎడ్ల వాసుదేవారెడ్డి, నిమ్మల నరేందర్‌గౌడ్, ఈరంకి వేణుకుమార్‌గౌడ్, మద్ది జగదీశ్వర్‌రెడ్డి, బండారి గోపాల్‌యాదవ్, గుర్జని గణేశ్‌గౌడ్, ఆదిల్ల పురుషోత్తం, కోట్ల వెంకటేశ్, ధర్మారెడ్డి, నయీం తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయిని దర్శించుకుంటున్న నాయకులు

మోడల్ స్కూల్లో సమస్యలు పరిష్కరిస్తా

మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్

కందుకూరు: మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ పేర్కొన్నారు. నేదునూరు పరిధిలోని మోడల్ స్కూల్ వరకు వెళ్లే రహదారి సమస్యను తన సొంత డబ్బుతో మొరం పోయించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శనివారం ఆ పాఠశాలకు వెళ్లే రహదారిని ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యే వరకు విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూస్తానన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను పరిష్కరిస్తానని కేఎల్‌ఆర్ పేర్కొన్నారు. మల్లారెడ్డి బావి నుంచి మాన్యగూడ ఆదిమైసమ్మ గుడి మీదుగా మద్దెలకుంట తండా వరకు రోడ్డు మరమ్మతులు చేయించడానికి నిధులు మంజూరు చేయించాలని స్థానికులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, పీఏసీఎస్ డైరెక్టర్ సాధ పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ పి.యాదిరెడ్డి, కె.రూప్‌చందర్, బొర్ర సురేష్, గంగుల సురేందర్‌రెడ్డి, మాదవరెడ్డి, వి.బాబు, రాములుగౌడ్, రాకేష్‌గౌడ్, ఎం.రాములు, దర్శన్, సురేందర్‌రెడ్డి, హన్మంత్‌నాయక్, ప్రవీణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నేదునూరులో మోడల్ స్కూల్‌ను పరిశీలిస్తున్న కేఎల్‌ఆర్ తదితరులు



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు, విద్యార్థులు

అబ్దుల్ కలాంకు నివాళి

కందుకూరు: దేశ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 9వ వర్ధంతిని పురస్కరించుకొని వందేమాతరం విద్యార్థి మహాఫోర్స్ నిర్వాహకుడు ఊటు మహేందర్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని నేదునూరులోని సెంట్ జోసెఫ్ స్కూల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊటు మహేందర్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్ గుండాల సురేశ్, ప్రిన్సిపాల్ శాంతిప్రియ జోసేశ్ మాట్లాడారు. అబ్దుల్ కలాం జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తగా, రచయితగా, ప్రొఫెసర్‌గా, దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతిగా ఎదిగారని కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ నాయకులు నవీన్, మధు, ఉపాధ్యాయులు ప్రసాద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు



బడంగ్‌పేట: ఘటాల ఊరేగింపులో పాల్గొన్న నాయకులు



నాదర్‌గుల్‌లో బోనాల ఉత్సవాల్లో మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటం రాజు బోనాలు ఘనంగా నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య గ్రామస్తులు బోనాల ఊరేగింపు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమానికి మేయర్ చిగురింత పారిజాత, కార్పొరేటర్లు నిమ్మల సునీత, మాజీ కౌన్సిలర్ అంకంగారి మంజుల కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

లార్డ్స్ ఒలంపియాడ్‌లో..

బడంగ్‌పేటలోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో విద్యార్థులు బోనాల సంబురాలు జరుపుకున్నారు. పోతురాజుల వేషాలతో విన్యాసాలు నిర్వహించారు. బాలికలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

వైభవంగా ఘటాల ఊరేగింపు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌లో శుక్రవారం రాత్రి ఘనంగా ఘటాల ఊరేగింపు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్‌కుమార్, స్థానిక నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, చిన నర్సింహారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రఘునందన్‌చారి, జంగయ్య, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీశ్, రాకేశ్, లడ్డుశ్రీకాంత్, తదితరులు ఉన్నారు.



బడంగ్‌పేట స్కూల్‌లో విద్యార్థుల పోతురాజుల విన్యాసాలు

బోనాలకు పటిష్ఠ బందోబస్తు

మీర్‌పేట: బోనాల పండుగ సందర్భంగా మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్మవారి ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపులో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 28, 29 తేదీల్లో మద్యం షాపులు మూసి ఉంటాయని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

జేఈ వ్యాక్సిన్ తప్పనిసరి

మహేశ్వరం: 15ఏళ్లలోపు పిల్లలకు మెదడువాపు వ్యాధి సోకకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా జేఈ వ్యాక్సిన్ టీకా వేయించాలని మండల ఎంపీహెచ్ఈఓ నర్సింహ స్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మన్సాన్‌పల్లి, కోళ్లపడకల్, అమీర్‌పేట్, పెద్దమ్మ తండా, గొల్లూరు, పోరండ్ల, ఆకన్‌పల్లి, సుభాన్‌పూర్, ఘట్టుపల్లి, డబిల్‌గూడ, మాణిక్యమ్మగూడ, పెండ్యాల, చిన్న తూఫ్ర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెదడువాపు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకా వేస్తున్నామని తెలిపారు. భోజన సమయంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు జలీల్, సువర్ణ, రాజు, రవి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గొల్లూరులో అంగన్‌వాడీ కేంద్రంలో జేఈ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ఎంపీడీఓ శైలజ



గంగారంలో మొక్కలు నాటుతున్న శైలజ

మహేశ్వరం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ శైలజ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో ఆమె ఫారెస్టు రోడ్డు పక్కన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలతో స్వచ్ఛమైన గాలి, పండ్లు, పూలు, ఔషధాలతో పాటు వర్షాలు సమృద్ధిగా కురవడంతో అనేక లాభాలున్నాయన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటి వాటి సంరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పరిమళ, టీఏ మహేందర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్

ఎల్‌బీనగర్: వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది లేకండా సిబ్బంది, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. జోనల్ పరిధిలోని 5 సర్కిళ్ల శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులతో శనివారం జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్కిళ్లలో ఉన్న ప్రధాన సమస్యలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై ఎక్కడ కూడా నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లను ఎక్కడ కూడా తవ్వవద్దని, అనుమతులు లేకుండా రోడ్లను తవ్విన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ అశోక్‌రెడ్డి, ఈఈ రమేష్‌బాబు, సీఆర్ఎంపీ అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్

మాలప్పకు నివాళి



మాలప్ప చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు, తదితరులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌కు చెందిన 18వ డివిజన్ కార్పొరేటర్ బండారి మనోహర్ తండ్రి దశదినకర్మను శనివారం బాలాపూర్‌లోని యాలాల బాల్‌రెడ్డి గార్డెన్‌లో నిర్వహించారు. మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, నేనావత్ బాలునాయక్, మున్సిపల్ అధికారులు, స్థానికులు, కుటుంబ సభ్యులు, బంధువులు విచ్చేసి మాలప్ప చిత్రపటానికి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. మాలప్ప ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమంలో మాలప్ప సతీమణి బండారు మణెమ్మ కుమారులు జనార్ధన్, మనోహర్, కూతురు పద్మ, అజయ్ తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ 8వ డివిజన్‌లోని రాఘవేంద్రకాలనీలో శనివారం మేయర్ పారిజాత డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంద్రసేనా, డీఈఈ జ్యోతి, నాయకులు సుభాన్‌యాదవ్, బంగారి అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

విద్యారంగంపై నిర్లక్ష్యం తగదు

హస్తినాపురం: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ అధ్యాపకుల వేతనాలకే సరిపోవడం లేదన్నారు. సమావేశంలో బొట్టు రమేశ్, చేపూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

హస్తినాపురం: బోనాల పండుగ సందర్భంగా వివిధ కాలనీల్లో అవసరమైన చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ దీపాలను శనివారం పంపిణీ చేశారు. ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో లైట్లను అమర్చాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ జగన్నాథం, ఏఈ హేమూనాయక్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాదగిరి, హనుమాన్‌నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, అరుణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.